epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 54 | శుక్రవారం | 14.06.2024



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

2

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



## సర్కారు బడులను సద్వినియోగం చేసుకోవాలి

3

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక



## ట్రెండింగ్‌లో మహేశ్ బాబు

4

- రాజమౌళి మూవీ కోసం వర్క్‌ఔట్



# నవాబుపేట అంగడిలో 'రింగ్'మాస్టర్లు!

- టెండర్ కోసం అడ్డదారులు
- తీసుకున్న దరఖాస్తులు 96, వేసినవి 5 టెండర్లే..!
- గతేడాడి రూ.9.25 లక్షలు.. ఈసారి రూ.9.35 లక్షలే..!
- రూ.10 వేల పెంపుతో టెండర్ దక్కించుకున్న వైనం
- 91 మందిని కమ్మిన అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

**జనగామ, మన చౌరాస్తా :**

తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పశువుల సంతగా పేరున్న నవాబుపేట అంగడిలో 'రింగ్' మాస్టర్లు రాజ్యమేలుతురున్నారు. ఏటా నిర్వహించాల్సిన సంత వేలం పాటను నిబంధనల ప్రకారం కాకుండా అక్రమ మార్గంలో దక్కించుకుని కాసులు పండించుకుంటు న్నారు. ఇదంతా సంబంధిత అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నా.. వారు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### అసలేం జరిగిందంటే..

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలోని నవాబుపేటలో శ్రీకోదండరామ స్వామి దేవాలయానికి సంబంధించి ప్రతి శుక్రవారం వారాంతపు సంత జరుగుతుంది. తెలంగాణలోని అతిపెద్ద సంతగా పేరున్న ఇక్కడి నుంచి పశువులు తీసుకెళ్లడానికి లారీల గడ్డకు ఏటా వేలం పాట నిర్వహిస్తారు. అయితే రెండేళ్ల కింద రూ.16 లక్షలకు పైగా వేలం పాటలో పోగా గతేడాది టెండరుదారులు రింగ్ అయి రూ.9.25 లక్షలకు దక్కించుకున్నారు. మళ్లీ ఈ సారి కూడా గురువారం జరిగిన టెండర్లో గ్రామానికి చెందిన గోసుల శ్రీనివాస్ రూ.9.35 లక్షలకు టెండర్ దక్కించుకున్నాడు. గత ఏడాది కంటే కేవలం రూ.10 వేల ఎక్కువతో టెండర్ దక్కడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### 91మంది ఏమైనట్టు...

సంత వేలం పాటకు నవాబుపేట దేవస్థానం అధి



కారురు కొన్ని రోజుల కింద టెండర్లు కాల్ చేశారు. అయితే షెడ్యూల్ ప్రకారం నిర్వహించే ఈ టెండర్‌కు రూ.1,000 రుసుం చెల్లించి ఫామ్స్ కొనుగోలు చేయాల్సింది. అధికారులు టెండర్ పిలిచిన నాటి నుంచి 96 దరఖాస్తులు కొనుగోలు చేశారు. అయితే ఐదుగురు మాత్రమే తమ సీల్ టెండర్లను దాఖలు చేశారు. దీన్ని బట్టి చూస్తే టెండరుదారులు కుమ్మక్కైనట్టు తెలుస్తోంది. ఇలా అంతా రింగుగా మారి తక్కువ ధరకు పశువుల టెండర్ దక్కించుకోవడంపై పలువురు తప్పు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కోదండరాం స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ మేకపోతుల నరసింహులు ఈ టెండర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈవో లక్ష్మీ ప్రసన్నకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు. కాగా, దీనిపై ఈవో లక్ష్మీ ప్రసన్న వివరణ ఇస్తూ విషయాన్ని దేవాదాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ టెంటర్ ప్రక్రియలో ఈవోతో పాటు ఇన్‌స్పెక్టర్ సుమతి, సీనియర్ అసిస్టెంట్ మోహన్, రవితేజ, రమేశ్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

General News



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## – మంత్రి ధనసరి అనసూయ

**ములుగు, మన చౌరాస్తా:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు,ఉచిత భోజనం , ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఉచిత వసతి తో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్థులు వారి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే గొప్ప విజయాలు సాధిస్తున్నారని , మహనీయుల జీవిత చరిత్ర , వారు చేసిన కృషి , సాధించిన విజయాలు విద్యార్థులకు పాఠ్య అంశాలుగా బోధించాలని మంత్రి సూచించారు. గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలలో అగన్వాడి కేంద్రలలోని చిన్నారులకు ఈ విద్య సంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదు కోసం జూన్ 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గంద్ర కోట శ్రీదేవి,డి ఈ ఓ పాణిని, డీఎస్పీ రవీందర్, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఎంఈఓ లు, విద్యార్థిన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ముంపు నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి..

ములుగు జిల్లా లో భవిష్యత్తులో ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలను రూపొందించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ షభరిష్, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సీహెచ్ మహేందర్జీ, ఏఎస్పి ఏటూరు నాగారం మహేష్ బి గితే, డీఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వరద సంసిద్ధత, వరద ముంపు నివారణకు చర్యలు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వేసవి కాలంలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించడానికి అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. వర్షకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో జిల్లా లో ముంపునకు గురై ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని, ఎన్నికల నేపథ్యం లో మూడు నెలల సమయం వృథాగా పోయిందని, వర్షాకాల సందర్భం గా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరదలు సంభవించే క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

# విదేశీ విద్యకు సీబీఎస్ఈ దోహదం

**జనగామ, మన చౌరాస్తా :** భవిష్యత్తులో విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు పాఠశాల స్థాయిలో సీబీఎస్ఈ ఎంతో దోహద పడుతుందని బిషప్ డాక్టర్ ఉడుముల బాల, మునిసిపల్ చైర్పర్సన్ పోకల జమున అన్నారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్లో సీబీఎస్ఈ నూతన బ్లాక్ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా నాణ్యమైన విద్యనందిస్తున్న సెయింట్ పాల్స్ యాజమాన్యం.. సామాన్యులకు సీబీఎస్ఈని అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. నాణ్యతా ప్రమాణాలతో మధ్యతరగతి వారికి అందుబాటులో ఈ విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు బండ పద్మ, గంగరబోయిన మల్లేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పాఠశాల




హెచ్ఎం రెవరెండ్ ఫాదర్ ఎన్.మరియా జోసెఫ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# రైతుల పొట్టగొడుతున్నరు

- బీఆర్ఎస్ జిల్లా నేత అల్లం ప్రదీప్‌రెడ్డి

**జనగామ, మన చౌరస్తా :** దేవరుప్పుల మండలం రంబోజీగూడెం వాగులో ఇసుక తవ్వకాల విషయంలో ఇరిగేషన్ అధికారి బినామీ కాంట్రాక్టర్లా వ్యవహరిస్తున్నారని, ఆయన తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని బీఆర్ఎస్ జనగామ జిల్లా నేత అల్లం ప్రదీప్రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన జనగామలో విలేకరులతో మాట్లాడారు. చెన్నూరు డ్యాం పనుల కోసం దేవరుప్పుల మండలం రంబోజీగూడెం వాగు నుంచి ఇసుక తరలింపు చేయడం సరికాదన్నారు. 2021లో చెన్నూరు డ్యాం నిర్మాణానికి టెండర్లు పిలిచారని, 2023లో రంబోజీగూడెం వాగులో చెక్ డ్యాం కట్టారని చెప్పారు. చెక్ డ్యాం కట్టకముందే డ్యాం నిర్మాణానికి టెండర్లు పిలవగా ఇక్కడి నుంచి ఇసుకను తరలించేలా అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్కుమార్ కలెక్టరు, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా తహసీల్దార్కు లెటర్ పెట్టారని ఆరోపించారు. గోదావరి నుంచి జనగామ మీదుగా వందలాది లారీల్లో ఇసుక వెళ్తుండగా... చెన్నూరు డ్యాంకు మాత్రం అక్కడ ఇసుక దొరకడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రదీప్రెడ్డి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేత ఉసిరిపెల్లి కొండాజీ పాల్గొన్నారు.

# కరెంట్ వైర్ అమర్చిన వ్యక్తి అరెస్టు

**ములుగు, మన చౌరాస్తా :** ములుగు మండలం బరిగినాలపల్లి గ్రామ శివారులో పంట పొలాలలో అడవి జంతువులను వేటడడం కోసం కరెంట్ వైర్ అమర్చిన వ్యక్తిని అరెస్టుచేశారు. అడవిపంది మృతి చెందిన అనంతరం కరెంట్ వైర్ చుడుతున్న బత్తుల రాజును రెడ్ హ్యాండెడ్ గా ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. చనిపోయిన అడవి పందికి పోస్టుమార్టం నిర్వహించి కననం చేశారు. కరెంటు వైర్ అమర్చడంతోనే పంది చనిపోయినట్టు నిందితుడు బత్తుల రాజు ఒప్పుకున్నాడు. ఫారెస్టు అధికారులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

# కేంద్ర మంత్రిని కలిసిన అరూరి

**వరంగల్, మన చౌరాస్తా :** ఢిల్లీ లో కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి బాధ్యతలు తీసుకున్న కిషన్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతో పాటు డిల్లీ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గా బాధ్యతలు తీసుకున్న బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



Local News



## ప్రభుత్వ పాఠశాలలను

# సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మన చౌరాస్తా: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అధునాతన పద్ధతిలో విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, ఉచిత సౌకర్యాలను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని రాఘవాపూర్ పరిధిలో గల ఎంపీయూపీఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మౌలిక వసతుల పనులను పర్యవేక్షించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన మరమ్మతుల పనులు రెండు రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసి, ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు రావాలని సూచించారు. అలాగే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, బడి బాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను, బడి బయట చిన్నారులను బడిలో చేర్చాలని, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల్లో కల్పించేటటు వంటి బోధన, తదితర విషయాల పట్ల అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడారు. అందరికీ పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందాయా? మధ్యాహ్న భోజన పథకం కింద గుడ్లు, పాలు, భోజనం అందిస్తున్నారా? అని కలెక్టర్ అడుగగా, ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేదనివిద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కొమురయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## బండి సంజయ్ బాధ్యతల స్వీకరణ


**హైదరాబాద్, మన చౌరాస్తా:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బాధ్యతలు తీసుకున్నారు. గురువారం ఢిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులతో చర్చించారు. వేదపండితులు, సాధువులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆయన అభిమానులు కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు

**జనగామ, మన చౌరాస్తా:** వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులపై యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టి అవగాహన పరచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. గురువారం జడ్పీ సీఈవో అనిల్ కుమార్ తో కలిసి గ్రామ పంచాయతీ స్థాయిలో కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. వర్షాకాలంలో తాగునీటి ద్వారా సంక్రమించే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా పారిశుద్ధ్యం లోపం వలన కలుషిత నీరు తో వచ్చే అతిసారా, కలరా, టైఫాయిడ్, మెదడు వ్యాపు స్వైన్ ఫ్లూ మొదలగు వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని నిలువ చేసిన ఆహార పదార్థాలను వినియోగించరాదని ప్రజలకు తెలియచెప్పాలన్నారు. మల విసర్జనకు మరుగుదొడ్లనే వినియోగించాలని, ఈగలు, దోమలు పెరగకుండా లార్వా స్థాయిలోనే నిరోధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లాలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సాగు చేస్తున్న ఆయిల్ ఫాంలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు.





# ట్రెండింగ్‌లో మహేశ్

మన చౌరాస్తా, సినిమా : సింహం ఒక్కడుగు వెనక్కి వేసేది వందడుగులు ముందుకేసి దూసుకుపోవడానికే! అలాగే, ఇప్పడు మహేష్ కెమెరాలకు దూరంగా ఉండేది... రేపటి నుంచి వెలుగుల మధ్య ఉండటానికే అని అంటున్నారు సూపర్‌స్టార్ ఫ్యాన్స్. ఇంకెన్నాళ్లు వెయిట్ చేయాలి అని ఒకింత విసుగును ప్రదర్శిస్తారనుకుంటే, జరుగుతున్న విషయాలను చిరునవ్వుతో చూస్తున్నారు ఘట్టమనేని సైన్యం. బాహుబలి, ట్రిపుల్ ఆర్.. సినిమా ఏదైనా జక్కన్న తీసే పద్ధతి, అయ్యే కాల్షీట్లను ఒక్కసారి గమనించిన వారు ఎవరైనా సరే.. నెక్స్ట్ సినిమా ప్రొడక్షన్ డ్యూరేషన్ మీద ఓ అంచనాకు వచ్చేస్తారు. రాజమౌళి కాంపౌండ్‌లోకి హీరో ఎంట్రీ ఇచ్చారంటేనే, కొన్నేళ్ల పాటు లాక్ అవ్వాల్సిందే. ఇప్పడు మహేష్‌దీ అదే పరిస్థితి. ఒక్కసారి షూటింగ్ మొదలయ్యాక లుక్ హైడ్ చేయాలి, సేమ్ లుక్‌ని మెయింటెయిన్ చేయాలి. ఇలాంటి ఎన్నో ఆంక్షలుంటాయి. ఏ మాత్రం ఫ్రీగా ఉన్నా బిఫోర్ షూటింగే కదా.. కొన్నాళ్ల పాటు మా సూపర్‌స్టార్ ఆ స్పేస్‌ని ఎంజాయ్ చేయడంలో తప్పేం లేదు.. అని కూల్‌గా ఉన్నారు ఘట్టమనేని సైన్యం. ఫ్యాన్స్ కూల్‌గా ఉన్నంతమాత్రాన మహేష్ కూల్‌గా లేరు. జక్కన్న మూవీ కోసం ఆల్రెడీ వర్కవుట్ స్టార్ట్ చేశారు. ఎప్పటికప్పడు మేకోవర్ అవుతూ లుక్ టెస్టులు చేస్తున్నారు. మరోవైపు స్టోరీ డిస్కషన్స్‌తో అప్‌డేట్ అవుతున్నారు. ప్రీ ప్రొడక్షన్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. ప్రాజెక్ట్ మొదలుపెట్టడానికి ముందు ఆ మాత్రం హోమ్ వర్క్ చేయాలి కదా అన్నది మహేష్ నుంచి వినిపిస్తున్న మాట.